# ఇంట్లో మరో పవర్ సెంటర్ ఆవిర్భవించడంతో కేటీఆర్ మానసిక సమతుల్యం కోల్పోయారు



- రేవంత్‌పై కేటీఆర్ వ్యాఖ్యలను ఖండించిన మహేశ్ గౌడ్
- ఇంట్లోని కుంపటితో కేటీఆర్ సతమతమవుతున్నారని ఎద్దేవా
- కవిత వ్యాఖ్యల నుంచి దృష్టి మరల్చే ప్రయత్నం చేస్తున్నారని విమర్శ

హైదరాబాద్ పెన్ పవర్:ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ చేసిన వ్యాఖ్యలను పీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్ తీవ్రంగా ఖండించారు. ఇంట్లో తలెత్తిన విభేదాలను తట్టుకోలేక, ఇంట్లో మరో అధికార కేంద్రం ఆవిర్భవించడంతో కేటీఆర్ మానసిక సమతుల్యం కోల్పోయి సీఎంపై నోటికివచ్చినట్లు మాట్లాడుతున్నారని ఆయన విమర్శించారు. పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో జరిగిన

-2 లో


# పెన్ పవర్
## తెలంగాణ రౌండప్
ఆదివారం 25 మే 2025 పేజీలు 8


# ధాన్యం తడవకుండా ముందస్తు చర్యలు చేపట్టండి

## మేడ్చల్ జిల్లా అడిషనల్ కలెక్టర్ విజయేందర్ రెడ్డి ఆదేశాలు..

- అకాల వర్షాల నుండి వరి ధాన్యం కాపాడేందుకు తక్షణ చర్యలు..
- శనివారం పలు ధాన్యం కొనుగోలు కేంద్రాలను సందర్శించిన అడిషనల్ కలెక్టర్..



కొనుగోలు కేంద్రాల్లో వరి ధాన్యం పరిశీలిస్తున్న అడిషనల్ కలెక్టర్ విజయేందర్ రెడ్డి..



మేడ్చల్ జిల్లా బ్యూరో, పెన్ పవర్, మే 24: అకాల వర్షాలకు ధాన్యం తడవకుండా ముందస్తుగా చర్యలు తీసుకోవాలని మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా అదనపు కలెక్టర్ విజయేందర్ రెడ్డి అన్నారు.. శనివారం మేడ్చల్ జిల్లా మూడు చింతలపల్లి మండలంలోని ఉద్దెమర్రి, కేశవరంలో ధాన్య కొనుగోలు కేంద్రాలను అదనపు కలెక్టర్ సందర్శించి పరిశీలించారు..ఆయన రైతులతో మాట్లాడుతూ సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ధాన్యాన్ని పరిశీలించి, అకాల వర్షాల నుండి కాపాడేందుకు..! ముందుస్తు చర్యలు చేపట్టాలని, కొనుగోళ్ళను వేగవంతం చేయాలని,ధాన్యాన్ని రైస్ మిల్లులకు మార్చాలని సూచించారు.. ఓపీఎంఎస్ ఎంట్రీలను వెంటనే పూర్తి చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.. ధాన్యం కొనుగోలు కేంద్రాలకు వెంటనే అదనపు వాహనాలను అందించాలని వరి రవాణా కాంట్రాక్టర్‌కు సూచించారు. ఈ కార్యక్రమంలో సివిల్ సప్లై శాఖ డిఎం సుగుణ బాయి, డీసీఎస్ఓ, తహశీల్దార్, డీటీసీలు పాల్గొన్నారు

# గ్రామ పాలన అధికారి పరీక్షలు.. సజావుగా నిర్వహించాలి..

## జిల్లా కలెక్టర్లతో.. సీసీఎల్ఏ కమిషనర్ నవీన్ మిట్టల్ వీడియో సమావేశం..




మేడ్చల్ జిల్లా కలెక్టర్ గౌతమ్ పోట్రు..

- నేడు ఉదయం 10:30 నుంచి మధ్యాహ్నం 1:30 వరకు గ్రామపాలన అధికారి పరీక్షలు..
- పరీక్షలు ముగిసిన తర్వాత జవాబు పత్రాలకు జేఎన్‌టీయుహెచ్‌కి తరలించాలి..

-2 లో

# హైదరాబాద్‌లో కుండబోత వర్షం..

## హైదరాబాద్ లో దంచి కొడుతున్న వర్షం..భారీగా ట్రాఫిక్ జాం.. లోతట్టు ప్రాంతాలు జలమయం..



హైదరాబాద్ పెన్ పవర్:హైదరాబాద్‌లో వర్షం దంచికొడుతుంది. నగరంలో వాతావరణం మారిపోయింది. జూబ్లీహిల్స్.. బంజారాహిల్స్.. ఫిలింనగర్ ..మొహదీపట్నం కార్వాన్ పరిసర ప్రాంతాల్లో కుండపోతగా ( మే 24 సాయంత్రం 7 గంటల సమయంలో) కురిసింది. భారీ వర్షంతో లోతట్టు ప్రాంతాల్లో రోడ్లపై నీరు చేరడంతో వాహనదారులు ఇబ్బందులు పడుతున్నారు.

కాగా మరో 3 గంటలపాటు నగరాన్ని ఈ కుండపోత వర్షం కొనసాగనుందని, లోతట్టు ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అధికారులు హెచ్చరించారు. అత్యవసరం అయితే తప్ప ఇళ్ల నుంచి బయటికి రావొద్దని, మ్యాన్ హెూల్స్ ప్రాంతాల్లో సురక్షితంగా ఉండాలని జీహెచ్ఎంసీ అధికారులు అలర్ట్ జారీ చేశారు. కాగా పలుచోట్ల విద్యుత్ అంతరాయం ఏర్పడింది. ఆఫీసుల నుంచి ఇళ్లకు వెళ్ళే సమయం కావడంతో నగరంలో పలుచోట్ల భారీగా ట్రాఫిక్ జామ్ ఏర్పడింది. రాత్రి సమయంలో తీవ్రమైన తుఫాన్ వచ్చే అవకాశం ఉందని వాతావరణ శాఖ ప్రకటించింది.



మేడ్చల్ జిల్లా కలెక్టర్ గౌతమ్ పోట్రు..




# గ్రామ పాలన అధికారి పరీక్షలు.. సజావుగా నిర్వహించాలి..

## జిల్లా కలెక్టర్‌లతో.. సీసీఎల్ఏ కమిషనర్ నవీన్ మిట్టల్ వీడియో సమావేశం..





- నేడు ఉదయం 10:30 నుంచి మధ్యాహ్నం 1:30 వరకు గ్రామపాలన అధికారి పరీక్షలు..
- పరీక్షలు ముగిసిన తర్వాత జవాబు పత్రాలకు జేఎన్‌టీయుహెచ్‌కి తరలించాలి..

**మేడ్చల్ జిల్లా బ్యూరో, పెన్ పవర్, మే 24:** గ్రామ పాలన అధికారి పరీక్షలను పకడ్బందీగా నిర్వహించాలని సిసిఎల్ఏ కమిషనర్ నవీన్ మిట్టల్ కలెక్టర్‌లకు సూచించారు.. ఆదివారం (నేడు) నిర్వహించనున్న..! గ్రామ పాలన అధికారి పరీక్షల నిర్వహణపై శనివారం ఆయన వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షా సమావేశం నిర్వహించారు.. ఈ సందర్భంగా సిసిఎల్ఏ కమిషనర్ నవీన్ మిట్టల్ మాట్లాడుతూ, మే 25న ఆదివారం (నేడు) ఉదయం 10:30 నుంచి మధ్యాహ్నం 1:30 గంటల వరకు నిర్వహించే గ్రామ పాలన అధికారి పరీక్షలను పకడ్బందీగా నిర్వహించాలని, జిల్లాలో నోడల్ అధికారి ఆధ్వర్యంలో ఈ మొత్తం ఏర్పాట్లు పూర్తి చేయాలని అన్నారు.. పరీక్ష కేంద్రాలకు ఉదయం 8 గంటల వరకు జవాబు పత్రాలను, 9.20 గంటల వరకు ప్రశ్నా పత్రాలను తరలించాలని అన్నారు. పరీక్షలు ముగిసిన తర్వాత జవాబు పత్రాలకు జాగ్రత్తగా సీల్ చేసి జేఎన్టియూహెచ్‌కు అందించాలని కలెక్టర్‌లకు సూచించారు.. అభ్యర్థులకు ఇవ్వగా మిగిలిన (ఉపయోగించని) జవాబు పత్రాలను కూడా తప్పనిసరిగా పరీక్ష కేంద్రాల నుంచి సేకరించాలని అన్నారు. పరీక్షా కేంద్రాల వద్ద సీటింగ్ అమరిక పక్కాగా ఉండాలని, అభ్యర్థులకు అవసరమైన త్రాగు నీరు, నిరంతరాయంగా విద్యుత్ సరఫరా వంటి సదుపాయాలు కల్పించాలని అన్నారు.. పరీక్షా కేంద్రాల వద్ద అవసరమైన మేర ఇన్విజిలేటర్ నియమించాలని, అభ్యర్థులు ఏ విధమైన ఎలక్ట్రానిక్ మరియు వాచీలు తీసుకురావద్దని అన్నారు. పరీక్ష కేంద్రాల వద్ద ఫస్ట్ ఎయిడ్ కిట్, ఓఆర్ఎస్ ప్యాకెట్ల తో మెడికల్ టీం ఏర్పాటు చేయాలని,

పరిసర ప్రాంతాల్లో పారిశుధ్య నిర్వహ ణ చర్యలు తీసుకోవాలని, పరీక్ష కేంద్రాల రూట్‌ల లో బస్సు నడపాలని అన్నారు. పరీక్షా కేంద్రాల పరిసరాలలో జిరాక్స్ షాపులు మూసి వేయాలని, 144 సెక్షన్ అమలు చేయాలని అన్నారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టర్ గౌతమ్, అడిషనల్ కలెక్టర్ విజయేందర్ రెడ్డి, డిఆర్ఓ హరిప్రియ, తహసీల్దారు స్వామి కూకట్ పల్లి తహసీల్దారు కార్యాలయం నుండి పాల్గొన్నారు..

## ఇంట్లో మరో పవర్ సెంటర్ ఆవిర్భవించడంతో కేటీఆర్ మానసిక సమతుల్యం కోల్పోయారు

- మొదటి పేజీ తరువాయి

పొరపాట్లను కవిత బహిరంగంగా ప్రస్తావించారని, ఆ అంశం నుంచి ప్రజల దృష్టిని మళ్లించేందుకే కేటీఆర్ ఇప్పుడు రేవంత్ రెడ్డిపై ఆరోపణలకు దిగుతున్నారని మండిపడ్డారు.
కాళేశ్వరం ప్రాజెక్టు అవినీతి వ్యవహారంలో కేసీఆర్‌కు నోటీసులు జారీ కావడంతో కేటీఆర్‌లో ఆందోళన మొదలైందని ఆయన పేర్కొన్నారు. బీఆర్ఎస్, బీజేపీ మధ్య లోపాయికారి ఒప్పందం ఉందని కవిత చేసిన వ్యాఖ్యలతో స్పష్టమవుతోందని తెలిపారు. పార్టీ నాయకత్వం కోసం కవిత, కేటీఆర్ మధ్య తీవ్రమైన పోటీ నెలకొందని, ఇదే సమయం కోసం హరీశ్ రావు కూడా ఎదురుచూస్తున్నారని ఆయన అభిప్రాయపడ్డారు. బీఆర్ఎస్ పార్టీ త్వరలోనే మూడు ముక్కలు కావడం ఖాయమని, భవిష్యత్తులో తెలంగాణ రాజకీయ చిత్రపటం నుంచి బీఆర్ఎస్ కనుమరుగవుతుందని జోస్యం చెప్పారు. కేసీఆర్ ప్రస్తుతం ఏం చేయాలో పాలుపోని స్థితిలో ఫామ్‌హౌస్‌కే పరిమితమయ్యారని, ఆయన చుట్టూ ఉన్నది ఎవరో ప్రజలందరికీ తెలుసని ఆయన వ్యాఖ్యానించారు.

# ఆపిల్ కు ట్రంప్ మళ్లా వార్నింగ్

హైదరాబాద్ పెన్ పవర్:
అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ సంచలన నిర్ణయం తీసుకున్నారు. శుక్రవారం ఆపిల్ సీఈఓ టిమ్ కుక్‌కు గట్టి హెచ్చరిక జారీ చేస్తూ అమెరికాలో అమ్ముడయ్యే ఐఫోన్‌లను తప్పనిసరిగా అమెరికాలోనే తయారు చేయాలని స్పష్టం చేశారు. ఒకవేళ భారత్‌లో కానీ లేదా ఇతర దేశాలలో కానీ తయారు చేస్తే వాటిపై కనీసం 25శాతం పన్నులు చెల్లించాల్సి ఉంటుందని తేల్చి చెప్పారు.ట్రంప్ తన ట్రూత్ సోషల్ పోస్ట్‌లో.. "అమెరికాలో విక్రయించే ఐఫోన్‌లు భారత్‌లోనో, లేదా మరెక్కడో కాకుండా అమెరికాలోనే తయారు కావాలని నేను టిమ్ కుక్‌కు చాలా కాలం క్రితమే చెప్పాను" అని పేర్కొన్నారు. ఒకవేళ అలా జరగకపోతే 25శాతం టారిఫ్‌లు కట్టాల్సి వస్తుందని హెచ్చరించారు. ఈ వార్త బయటపడగానే ఐఫోన్ తయారీ కంపెనీ ఆపిల్ షేర్లు ప్రీమార్కెట్ ట్రేడింగ్‌లో 3శాతం పైగా పడిపోయాయి.అసలు విషయం ఏమిటంటే.. చైనాపై ట్రంప్ విధించిన పన్నుల కారణంగా ఆపిల్ తన ఐఫోన్ల తయారీని చైనా నుంచి భారత్‌కు మార్చాలని చూస్తోంది. తమ సప్లై చైన్‌లను సర్దుబాటు చేసుకునే ప్రణాళికలో భాగంగా ఈ చర్య చేపట్టింది. అయితే, ఆపిల్ తీసుకున్న ఈ నిర్ణయం ట్రంప్‌కు తీవ్ర ఆగ్రహాన్ని తెచ్చిపెట్టింది. గత వారం తన మిడిల్ ఈస్ట్ పర్యటనలో కూడా ఈ విషయాన్ని ప్రస్తావించి.. "నిన్న నాకు టిమ్ కుక్‌తో చిన్న సమస్య వచ్చింది. అతను భారతదేశం అంతటా తయారీ యూనిట్లను ఏర్పాటు చేస్తున్నాడు. మీరు భారతదేశంలో నిర్మించడం నాకు ఇష్టం లేదు. ఆపిల్ అమెరికాలోనే తమ ఉత్పత్తిని పెంచుకోవాలి" అని ట్రంప్ అన్నారు.టారిఫ్‌లు, భౌగోళిక రాజకీయ ఆందోళనల మధ్య చైనాపై ఆధారపడటాన్ని తగ్గించుకోవడానికి వచ్చే ఏడాది



చివరి నాటికి తన అమెరికా ఐఫోన్ సరఫరాలో ఎక్కువ భాగాన్ని భారతదేశం నుంచి పొందాలనే ఆపిల్ ప్రణాళికను ట్రంప్ వ్యాఖ్యలు దెబ్బతీశాయి. ప్రస్తుతం ఆపిల్ తన ఐఫోన్‌లలో ఎక్కువ భాగం చైనాలో తయారు చేస్తుంది. అమెరికాలో స్మార్ట్‌ఫోన్ ఉత్పత్తి అస్సలు లేదు.చైనాలో కోవిడ్ లాక్‌డౌన్‌ల వల్ల అతిపెద్ద ప్లాంట్‌లో ఉత్పత్తి దెబ్బతిన్నప్పుడు, ప్రపంచంలో రెండవ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థ (చైనా) నుంచి ఆపిల్ దాని సరఫరాదారులు వేగంగా దూరంగా కదులుతున్నారు. భారతదేశంలో తయారు చేయబడిన ఐఫోన్‌లలో ఎక్కువ భాగం దక్షిణ భారతదేశంలోని ఫాక్స్‌కాన్ టెక్నాలజీ గ్రూప్ ఫ్యాక్టరీలో అసెంబుల్ చేయబడుతున్నాయి. విస్ట్రాన్ కార్ప్ స్థానిక వ్యాపారాన్ని కొనుగోలు చేసిన టాటా గ్రూప్ ఎలక్ట్రానిక్స్ తయారీ విభాగం, అలాగే భారతదేశంలో పెగట్రాన్ కార్ప్ కార్యకలాపాలను నిర్వహిస్తుంది. ఈ సంస్థలు కూడా కీలకమైన సరఫరాదారులుగా ఉన్నాయి. టాటా, ఫాక్స్‌కాన్ కూడా దక్షిణ భారతదేశంలో కొత్త ప్లాంట్లను నిర్మిస్తున్నాయి. ఉత్పత్తి సామర్థ్యాన్ని పెంచుతున్నాయని బ్లూమ్‌బెర్గ్ న్యూస్ గతంలో నివేదించింది. మార్చి వరకు 12 నెలల్లో ఆపిల్ భారతదేశంలో ఏకంగా 22 బిలియన్ డాలర్ల విలువైన ఐఫోన్‌లను అసెంబుల్ చేసింది. ఇది అంతకు ముందు సంవత్సరం కంటే ఉత్పత్తిలో దాదాపు 60శాతం పెరుగుదలను సూచిస్తుంది. ట్రంప్ హెచ్చరికతో ఆపిల్ భవిష్యత్ వ్యూహాలు ఎలా మారతాయో వేచి చూడాలి. అమెరికాలోనే ఐఫోన్‌లను తయారు చేయాలన్న ట్రంప్ ఒత్తిడికి ఆపిల్ లొంగుతుందా, లేక ఇండియాలో విస్తరణ ప్రణాళికలను కొనసాగిస్తుందా అనేది చూడాలి.

# ఆ దేవుడు చుట్టూ దెయ్యాలు ఎవరు..

హైదరాబాద్ పెన్ పవర్:
అమెరికాలో కొడుకు గ్రాడ్యుయేషన్ డేకు కవిత వెళ్లిపోయింది. అక్కడ కొడుకు తో కలిసి ఫోటోలు దిగింది. సోషల్ మీడియాలో పోస్ట్ చేసింది. కానీ యాదృచ్ఛికంగా గులాబీ క్యాంపు నుంచి ఎటువంటి ప్రశంసలు కవిత పోస్టుకు దక్కలేదు. ఇక కవిత రాసిన లెటర్స్ బయటకు రిలీజ్ కావడంతో ఒక్కసారిగా కలకలం నెలకొంది. ఈ లెటర్స్ పై గులాబీ పార్టీ మౌత్ పీస్ నమస్తే తెలంగాణ..ఏదో గాయి గత్తర చేయబోయింది గాని.. ఇప్పుడు కవితనే నేనే ఆ లెటర్స్ రాశానని ఒప్పుకుంది. మరి ఈ లెక్కన ఆ పార్టీ మౌత్ పీస్ తలకాయ ఎక్కడ పెట్టుకుంటుందో చూడాలి.. అన్నట్టు శంషాబాద్ విమానాశ్రయంలో దిగి దిగగానే కవితను విలేకరులు చుట్టుముట్టారు. వాళ్లు ఏం అడుగుతారో కవితకు తెలుసు. పైగా తన మనసులో ఎలాంటి భావం ఉందో కూడా ఆమెకు తెలుసు. అందుకనే నేరుగా చెప్పేసింది.." ఆ లెటర్స్ రాసింది నేనే. కానీ అది ఇంటర్నల్ మేటర్. అలాంటి లెటర్స్ లీక్ చేసింది ఎవరో మీరే ఇమాజిన్ చేసుకోండి. కెసిఆర్ దేవుడు లాంటి వ్యక్తి. కానీ ఆయన చుట్టూ దయ్యాలు ఉన్నాయి. కెసిఆర్ లీడర్ షిప్ లోనే పనిచేస్తాను. నాకు వేరే వ్యాపకాలు లేవు. పార్టీలో ఇంటర్నల్ ఇష్యూస్ గురించి ఇలాంటి లెటర్స్ రాయడం మాకు కామనే. కానీ ఈసారి మాత్రమే బయటికి ఎక్స్పోజ్ అయింది. కానీ ఈ లెటర్స్ ని చూసి కాంగ్రెస్, బిజెపి నాయకుకు ఎగిరి ఎగిరి పడుతున్నారు. కోతికి కొబ్బరి హాయ్ దొరికినట్టుగా వారు సంబర పడాల్సిన అవసరం లేదు " ఇవీ విలేకరులతో కవిత మాట్లాడిన మాటలు క్లుప్తంగా..వాస్తవానికి నిన్నటి నుంచి కవిత లెటర్స్ మీద విపరీతమైన చర్చ జరుగుతూనే ఉంది.. కేసీఆర్ క్యాంపు నుంచి ఒక్క ఖండన కూడా రాలేదు. కవిత వర్గాల నుంచి కూడా ఎటువంటి కూడా రాలేదు. దాసోజు శ్రవణ్ లాంటి కొంతమంది నాయకులు స్పందించినప్పటికీ.. అధికారికంగా గులాబీ పార్టీ నుంచి ఎటువంటి ఖండనలు లేవు. అయితే కవిత పై కెసిఆర్ కు కోపం ఉందని, కేటీఆర్ కూడా అలానే ఉన్నాడని.. శంషాబాద్ లో శుక్రవారం చోటుచేసుకున్న పరిస్థితులు చెబుతున్నాయి. కవిత అమెరికా నుంచి వచ్చిన తర్వాత శంషాబాద్ ప్రాంతానికి గులాబీ పార్టీ నాయకులు రాలేదు. అక్కడ గులాబీ పార్టీ జెండాలు కనిపించలేదు. కేటీఆర్, ఇతర నాయకుల ప్రస్తావన కనిపించలేదు. కేవలం జాగృతి నాయకులు, లీడర్లు మాత్రమే అక్కడ కనిపించారు. టీం కవిత అనే పేరుతో కొన్ని ప్లకార్డులు కనిపించాయి. మొత్తంగా చూస్తే పార్టీ పరంగా ఆమెకు దూరంగా ఉండాలని కెసిఆర్ క్యాంప్ నుంచి ఆదేశాలు వచ్చాయని అనుకోవాలా?కెసిఆర్ దేవుడైతే ఆయన చుట్టూ ఉన్న దయ్యాలు ఎవరు? కవిత ఎవరిని ఉద్దేశించి ఆ వ్యాఖ్యలు చేశారు? కెసిఆర్ కోటరీలోకి వెళ్లే ధైర్యం కేటీఆర్, హరీష్ రావుకు మాత్రమే ఉంటుంది. మహా అయితే సంతోష్ రావు కొంత పరిధిలోకి వెళ్లగలడు. అలాంటప్పుడు కెసిఆర్ చుట్టూ ఉన్న దయ్యాలు ఎవరు? హరీష్ రావు తో కవితకు విభేదాలు లేవు. అంటే ఒక రకంగా కవిత పొలిటికల్ గ్రోతింగ్ కు

కేటీఆర్ అడ్డుపడుతున్నాడా? అందువల్లే ఆమె రాసిన లెటర్ బయటకు వచ్చిందా? అంటే సోదరుడితో ఉన్న ఆగాధం కాస్త పెరుగుతున్నట్టే భావించాలా? కానీ కవిత వ్యాఖ్యలతో ఒక స్పష్టత వచ్చినట్టు భావిస్తున్నారు రాజకీయ విశ్లేషకులు.ఒకవేళ ఇది గనుక కెసిఆర్ కుటుంబం ఆడుతున్న నాటకం అయితే.. దానికి కాలమే సమాధానం చెబుతుంది. మొత్తానికి కవిత వేస్తున్న అడుగులు.. ఆమె చేస్తున్న వ్యాఖ్యలు.. ఆలోచనలు జనానికి ఒక క్లారిటీ ఇస్తున్నాయి. ఇప్పటికే ఆమె సామాజిక తెలంగాణ సాధించుకోలేకపోయామని తండ్రికి ఒక రకమైన హెచ్చరిక పంపింది. ఇప్పుడేమో దయ్యాల ప్రస్తావని తీసుకొచ్చింది. మొత్తంగా కెసిఆర్ అనే వ్యక్తి నీడ నుంచి దూరంగా జరిగి.. సొంతంగా తన రాజకీయ కార్యశాలను నిర్మించుకోబోతున్నట్టు స్పష్టంగా తెలుస్తోంది..

# కవిత కొత్త పార్టీ? సామాజిక తెలంగాణే ఎజెండానా!

- ఆమె ఫ్లెక్సీల్లో డిఫరెంట్ కలర్
- అందులో కనిపించని కేసీఆర్ ఫొటో
- బీసీలే ఎజెండాగా ముందుకెళ్తారా?
- మీడియా, పొలిటికల్ సర్కిల్స్? లో హాట్ టాపిక్




**హైదరాబాద్ పెన్ పవర్:** బీఆర్ఎస్ ఎమ్మెల్సీ, మాజీ సీఎం కేసీఆర్ కూతురు కవిత కొత్త పార్టీ పెట్టబోతున్నాని ప్రచారం జరుగుతోంది. అమెరికా పర్యటన ముగించుకొని నిన్న శంషాబాద్ వచ్చిన కవితకు స్వాగతం పలికేందుకు బీఆర్ఎస్ నేతలెవరూ రాలేదు. కానీ భారత జాగృతి కార్యకర్తలు, ఆమె అభిమానులు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు. ఈ సందర్భంగా డిఫరెంట్ కలర్ తో కూడిన భారీ ఫెక్సీని వారు ప్రదర్శించారు. బ్లూ కలర్ లో సామాజిక న్యాయానికి సంకేతంగా ఈ ఫ్లెక్సీ ఉంది. అదే సమయంలో సామాజిక తెలంగాణ సారథిగా కవితను పేర్కొంటూ వందల సంఖ్యలో ఫ్లెక్సీలను కూడా ప్రదర్శించారు. గత కొంత కాలంగా బీసీ ఎజెండాతో కవిత పనిచేస్తున్నారు. రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన కులగణన సమయంలోనూ తన వివరాలు ఇచ్చారు. అదే సమయంలో కులాల వారీగా సమావేశాలు ఏర్పాటు చేసి.. తన ఇంట్లోనే వారి సాదక బాధకాలు తెలుసుకున్నారు. ఇటీవల మేడే సందర్భంగా తన నివాసంలో ఏర్పాటు చేసిన సమావేశంలో పదేండ్లు బీఆర్ఎస్ పాలన చేసినా సామాజిక తెలంగాణ సాధించలేక పోయామంటూ సొంత పార్టీపైనే విమర్శలు ఎక్కు పెట్టారు.

ఇవన్నీ చూస్తుంటే ఆమె పార్టీ పెట్టేందుకు చాలా కాలం నుంచి ప్రిపేర్ అవుతున్నట్టు స్పష్టంగా కనిపిస్తున్నాయి. బీఆర్ఎస్ పార్టీ ఓటమి కారణాలను స్పష్టంగా ఎత్తి చూపిన కవిత.. ఈ మేరకు పార్టీ చీఫ్?, తన తండ్రి కేసీఆర్ కు లేఖ రాయడం.. ఆ లేఖ కాస్తా ఆమె హైదరాబాద్ కు వచ్చే ముందు రోజే వైరల్ కావడం.. ఆమె ఫ్లయిట్ దిగి వస్తుండగానే 'సామాజిక తెలంగాణ సారథి కవిత' అనే భారీ ఫ్లెక్సీతో అభిమానులు రావడం.. వందల సంఖ్యలో ప్లకార్డులు కనిపించడం.. ఇవన్నీ చూస్తుంటే ముందు చూపుతో ఆర్గనైజ్డ్ గానే చేశారనే వాదన బలంగా వినిపిస్తోంది. ఎక్కడ కూడా గులాబీ బాస్ కేసీఆర్, వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, మాజీ మంత్రి హరీశ్ రావు ఫొటోలు కనిపిచలేదు. కేవలం కవిత ఫొటోలతో కూడిన ప్లకార్డులు దర్శనమిచ్చాయి. ఆ ప్లకార్డుల్లో టీమ్ కవితక్క అని ఉంది.

**కారు జోరు తగ్గిందని..**

పదేండ్లు అధికారంలో ఉన్న బీఆర్ఎస్ పార్టీ ప్రాభవం కోల్పోయింది. అసెంబ్లీ ఎన్నికల్లో అధికారం కోల్పోయింది. ఆ పార్టీకి 39 స్థానాలు వచ్చాయి. అందునా కంటోన్మెంట్ స్థానం నుంచి గెలిచిన లాస్య నందిత మృతి చెందడంతో ఉప ఎన్నిక రాగా ఆ స్థానం కాస్తా కాంగ్రెస్ వశమైంది. ఉన్న 38 స్థానాల్లో పది మంది ఎమ్మెల్యేలు కాంగ్రెస్ పార్టీలో చేరారు. దీంతో బలం కాస్తా 28కి చేరింది. ఆ తర్వాత వచ్చిన పార్లమెంటు ఎన్నికల్లో బీఆర్ఎస్ డిపాజిట్లు కోల్పోయింది. ఒక్కటంటే ఒక్క స్థానంలోనూ గెలుపొందలేదు. తర్వాత జరిగిన ఎమ్మెల్సీ ఎన్నికల్లో కనీసం అభ్యర్థులను కూడా నిలబెట్టలేదు. ఈ క్రమంలో పార్టీ కేడర్ లో నైరాశ్యం అలుముకుంది. సోషల్ మీడియాలో కాంగ్రెస్ పై ట్రోలింగ్స్ చేస్తున్నా.. పార్టీ భవిష్యత్ పై ఆశలు సన్నగిల్లుతున్నాయి. పార్టీ చీఫ్ కేసీఆర్ ఫాంహౌస్ కే పరిమితమయ్యారు. ఆయనను, మాజీ మంత్రి హరీశ్ రావును కాళేశ్వరం కేసు చుట్టుముట్టింది. పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ను ఫార్ములా ఈ రేసింగ్ కేసు వెంటాడుతోంది. ఈ తరుణంలో పార్టీకి పునర్వైభవం కష్టతరంగా మారింది.

**తెరపైకి తమిళనాడు తరహా పాలిటిక్సా!?**

తమిళనాడు తరహా రాజకీయాలకు తెలంగాణ కేంద్ర బిందువు కాబోతోందా..? అన్న చర్చ మొదలైంది. అక్కడ ద్రవిడ పేరుతోనే రెండు పార్టీలున్నాయి. ఒకటి స్టాలిన్ నేతృత్వంలోని డీఎంకే, మరొకటి దివంగత జయలలిత సారథ్యం వహించిన ఏఐఏ డీఎంకే.. ఇక్కడ కూడా అదే ఫార్ములాను కేసీఆర్ తెరవెనుక నుంచి ప్లాన్ చేస్తున్నారా..? అనే చర్చ మొదలైంది. బీఆర్ఎస్ కు ప్రత్యామ్నాయంగా జాతీయ పార్టీలకు చెక్ పెట్టేందుకే కేసీఆరే పార్టీ పెట్టిస్తున్నారా? అన్నది హాట్ టాపిక్ గా మారింది. కవిత పార్టీ విజయం.. పరాజయం మాట అటుంచితే బీసీ ఎజెండాతో ముందుకు వెళ్లి ఓట్లు చీల్చడం ద్వారా బీఆర్ఎస్ పార్టీకి పూర్వవైభవం తేవలన్న ప్లాన్ ఉండొచ్చనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. బీసీలు, మహిళల ఓటు బ్యాంకునే ఆమె లక్ష్యం చేసుకోవచ్చనే వాదన బలంగా వినిపిస్తోంది. కవిత ఈ ఆపరేషన్ లో సక్సెస్ అయితే బీఆర్ఎస్ తిరిగి అధికారంలోకి వచ్చే అవకాశం ఉందనే వాదన కూడా ఉంది.

# పోలవరం లో అక్రమ ఇసుక రవాణా




**హైదరాబాద్ పెన్ పవర్:** తూర్పుగోదావరి జిల్లా హుక్కంపేట గ్రామ పరిసర ప్రాంతాల నుంచి ఏలూరు జిల్లా పోలవరం ఇటుక బట్టిలకు మట్టిని పది చక్రాల లారీల ద్వారా అక్రమంగా తరలిస్తున్న విషయం వెలుగులోకి వచ్చింది. పర్మిషన్ లేని ఈ రవాణాపై సమాచారం అందిన పోలవరం విఆర్ఓలు, తక్షణమే స్పందించి మార్గమధ్యంలో లారీలను ఆపి తనిఖీలు నిర్వహించారు. తనిఖీల్లో లారీలకు సంబంధించి ఎటువంటి పర్మిషన్ లెటర్‌లు లేదా చట్టపరమైన కాగితాలు లేవని గుర్తించడంతో, విఆర్ఓలు పోలవరం పోలీసుల సహకారంతో లారీలను పోలీస్ స్టేషన్‌కు తరలించేందుకు చర్యలు ప్రారంభించారు. అయితే ఈ సమయంలో లారీలకు సంబంధించిన ఓ వ్యక్తి పోలీసులపై దురుసుగా ప్రవర్తించడంతో కాసేపు ఘర్షణ చోటుచేసుకుంది. తరువాత పరిస్థితిని నియంత్రించిన పోలీసులు, సంబంధిత లారీలను పోలవరం పోలీస్ స్టేషన్‌కు తరలించారు. ఈ ఘటనపై పూర్తి విచారణ చేపట్టి, చట్టవిరుద్ధంగా మట్టి రవాణా చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

# ప్రాజెక్టు పనులను నిర్దేశించుకున్న లక్ష్యానికి అనుగుణంగా పూర్తి చేయాలి



**హైదరాబాద్ పెన్ పవర్:** ప్రాజెక్టు పనులను నిర్దేశించు కున్న లక్ష్యానికి అనుగుణంగా పూర్తి చేసేందుకు అదనపు మిషనరీ, సిబ్బందిని ఏర్పాటు చేసుకొని వేగవంతం చేయాలని రాష్ట్ర జలవనుర్ల శాఖ మంత్రి డాక్టర్ నిమ్మల రామానాయుడు ఆదేశించారు. విజయ వాడ క్యాంపు కార్యాలయంలో పోలవరం ఎడమ కాలువ, హంద్రీనీవా, వెలిగొండ ప్రాజెక్ట్ పనుల పురోగతి పై వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సమావేశంలో ఇరిగేషన్ సలహాదారు ఎం. వెంకటేశ్వర రావు, ఈఎన్సీ నరసింహమూర్తి, ఆయా ప్రాజెక్ట్ ల సీఈ, ఎస్ఈ, ఈఈ లు, ఏజెన్సీల ప్రతినిధులు పాల్గొన్నారు. ప్రాజెక్టు పనుల్లో నాణ్యత విషయంలో రాజీ పడొద్దని, లక్ష్యానికి అనుగుణంగా పనులు పూర్తిచేసేలా అధికారులు ఎప్పటికప్పుడు పర్యవేక్షణ చేయాలని ఆదేశాలు ఇచ్చారు. ఇటీవల కురుస్తున్న అకాల వర్షంతో వేగంగా జరుగుతున్న పనులకు ఆటంకం కలిగిస్తోందని మంత్రి దృష్టికి అధికారులు తీసుకువచ్చారు. వెలిగొండ ప్రాజెక్ట్ హెడ్ రెగ్యులేటర్, టన్నెల్స్, ఫీడర్ కెనాల్, పునరావాస కాలనీల నిర్మాణ పనులు వేగవంతం చేయాలని మంత్రి తెలిపారు.

# రాజధానిపై వైసీపీ.. యూటర్న్...



**హైదరాబాద్ పెన్ పవర్:** ఆంధ్రప్రదేశ్ రాజధాని విషయంలో వైసీపీ అధ్యక్షుడు జగన్మోహన్ రెడ్డి ఆలోచనల్లో మార్పు వచ్చిందా.. పోగొట్టుకున్న చోటే వెదుక్కోవడానికి సిద్ధమయ్యారా అనే సందేహాలు వ్యక్తం అవుతున్నాయి. ఏపీ రాజధానికి అవసరమైన నిర్మాణాల విషయంలో చేసిన కామెంట్ల వెనుక వ్యూహమేమిటనే చర్చ మొదలైంది. వైసీపీ అధ్యక్షుడు, మాజీ సీఎం జగన్మోహన్ రెడ్డి ఏపీ రాజధాని నిర్మాణంపై చేసిన వ్యాఖ్యల వెనుక అంతరార్థం ఏమిటనే సందేహాలు అందరిలో నెలకొన్నాయి. అమరావతి నిర్మాణ వ్యయంపై జగన్ లేవనెత్తిన ప్రశ్నలు, ఎక్కడ పోగొట్టుకున్నారో అక్కడే తిరిగి దక్కించుకోవాలని భావిస్తున్నట్టు స్పష్టమవుతోంది. ఏపీ రాజధాని అమరావతి నిర్మాణ పనుల టెండర్లపై వైసీపీ అధ్యక్షుడు జగన్మోహన్ రెడ్డి ఆరోపణలు చర్చనీయాంశం అయ్యాయి. రాజధాని నిర్మాణ పనుల అంచనాలు భారీగా పెంచడం వెనుక పెద్ద ఎత్తున ముడుపులు చేతులు మారాయని జగన్ ఆరోపించారు. మొబిలైజేషన్ అడ్వాన్సులు చెల్లించి వాటి ద్వారా ముందే ముడుపులు వసూలు చేస్తున్నారని, జ్యుడిషియల్ ప్రివ్యూ రద్దు చేయడం వెనుక అసలు కారణం ఇదేనని ఆరోపిస్తున్నారు. అమరావతిలో 50వేల ఎకరాల్లో రాజధాని పనులకు రూ. 77వేల కోట్లు ఖర్చు చేస్తూ మరో 50వేల ఎకరాలను సేకరించాలనే ప్రతిపాదనల్ని కూడా జగన్ తప్పు పడుతున్నారు. వేల కోట్లను ఒకే ప్రాంతంలో ఖర్చు చేయడాన్ని తప్పు పడుతున్నారు. ఈ క్రమంలో విజయవాడ-గుంటూరు మధ్య రాజధాని భవనాల నిర్మాణం చేపట్టాలని జగన్ డిమాండ్ చేశారు. ఏపీ సీఎంగా జగన్మోహన్ రెడ్డి ఐదేళ్ల పాటు పనిచేశారు. బాధ్యతలు చేపట్టిన వెంటనే 2019లో ఏపీలో ఇసుక తవ్వకాలపై నిషేధం విధించారు. దాదాపు 9నెలల పాటు ఇసుక తవ్వకాలపై ఆంక్షలు కొనసాగాయి. వైసీపీ ప్రభుత్వ ప్రాధాన్యతల్లో అమరావతి నిర్మాణం లేకపోవడంతో ఆ పనులు కూడా ఆపేశారు. ఇసుక తవ్వకాలు, అమ్మకాలపై నిషేధం విధించడంతో ఏపీలో ఒక్కసారిగా నిర్మాణ రంగం కుదేలైంది. ప్రధానంగా కృష్ణా తీరంలో ఉండే విజయవాడ, గుంటూరు నగరాల్లో రియల్ ఎస్టేట్ ఆరేళ్ల తర్వాత కూడా ఇంకా కోలుకోలేదు. 2019 డిసెంబర్‌లో ముఖ్యమంత్రి హోదాలో జగన్ అసెంబ్లీ వేదికగా మూడు రాజధానుల ప్రకటన చేశారు. పరిపాలనా రాజధానిని విశాఖపట్నం తరలించనున్నట్టు ప్రకటించారు. న్యాయ రాజధాని కర్నూలు, శాసన రాజధాని అమరావతిలో కొనసాగిస్తామని చెప్పారు. దీనిని రాజధాని నిర్మాణానికి భూములు ఇచ్చిన రైతులు, విపక్షాలు వ్యతిరేకించాయి. దాదాపు నాలుగున్నరేళ్ల పాటు ఇదే డ్రామా కొనసాగింది. విశాఖపట్నం రాజధానిగా చేసుకుని పరిపాలన సాగించాలని జగన్మోహన్ రెడ్డి చేసిన ప్రయత్నాలు ఫలించలేదు. విశాఖ రాజధాని ప్రకటన ఎందుకు చేశారో, ఎందుకు వెళ్లలేకపోయారనే దానిపై కూడా స్పష్టత లేదు. మొదట్లో కోవిడ్ కారణంగా జాప్యం జరిగిందని ప్రచారం జరిగినా ఆ తర్వాత పొలిటికల్ డ్రామాతో కాలం గడిచిపోయింది. ఇటు అమరావతి నిర్మాణాన్ని నిర్లక్ష్యం చేసి అటు విశాఖపట్నం వెళ్లలేక 2024 ఎన్నికల్లో పరాజయాన్ని మూటగట్టుకోవాల్సి వచ్చింది. రాజధానికి అవసరమైన భవనాలను 500 ఎకరాల్లో కట్టేయాలని జగన్ కూటమి ప్రభుత్వానికి సూచించారు. విజయవాడ-గుంటూరు మధ్యలో నాగార్జున యూనివర్సిటీ సమీపంలో 500 ఎకరాల్లో ప్రభుత్వ భవనాలు నిర్మిస్తే రెండు నగరాల్లో కలిసిపోతాయని ప్రభుత్వంపై పెద్దగా భారం ఉండదని సూచించారు. రాజధాని నిర్మాణానికి వేల కోట్లు ఖర్చు చేయడంపై అభ్యంతరం వ్యక్తం చేస్తున్న జగన్.. తాను అధికారంలో అదే 500 ఎకరాల్లో విజయవాడ-గుంటూరు మధ్య శాశ్వత భవనాలను నిర్మించే ప్రయత్నాలు ఎందుకు చేయలేదనే ప్రశ్నలు తలెత్తుతున్నాయి. వైసీపీ అధ్యక్షుడు జగన్మోహన్ రెడ్డి నివాసం ఉంటున్న తాడేపల్లిలో 2019 ఎన్నికల్లో వైసీపీకి గట్టి పట్టు ఉండేది. 2024 ఎన్నికల నాటికి అది తారుమారైంది. విజయవాడ నగరంలో తగినన్ని భూములు లేకపోవడంతో గుంటూరు జిల్లా తాడేపల్లి వైపు నగరం విస్తరించాల్సి ఉన్నా వైసీపీ ప్రభుత్వ విధానాలతో అది నిలిచిపోయింది. రియల్ ఎస్టేట్ నిర్మాణాలు ఎక్కడివక్కడ నిలిచిపోయాయి. 2019కు ముందు వైసీపీకి చెందిన ఎమ్మెల్యేలు తాడేపల్లి పరిసర ప్రాంతాల్లో మొదలు పెట్టిన రియల్ ఎస్టేట్ ప్రాజెక్టులు ముందుకు సాగక రైతులకు చెల్లించిన అడ్వాన్సులు కూడా వదిలేసుకున్నారు. విజయవాడ-గుంటూరు మధ్య సహజంగా జరగాల్సిన అభివృద్ధి కూడా జగన్ హయాంలో మందగించిందనే విమర్శలు ఉన్నాయి. 2024 ఎన్నికల్లో మంగళగిరి నియోజక వర్గంలో వైసీపీ ఓటమికి ఇదే కారణమైంది. 2019 ఎన్నికల్లో రాజధాని ప్రాంతంలో ఉన్న నియోజక వర్గాల్లో వైసీపీ అభ్యర్థులు గెలుపొందారు. అమరావతిపై వైసీపీ తీసుకున్న విధానపరమైన నిర్ణయాలతో 2024 నాటికి పరిస్థితి తారుమారైంది. ఇప్పుడు మళ్లీ జగన్ అమరావతిని కాదని విజయవాడ - గుంటూరు ప్రాంతంపై అభిమానం ప్రదర్శించడం వెనుక ఇంకేదో స్కెచ్ ఉందనే సందేహాలు వ్యక్తమవుతున్నాయి. ఏపీ రాజధానిగా అమరావతి నిర్మాణం విషయంలో ఇప్పటికే వైసీపీ వైఖరిని అధికారంగా వెల్లడించలేదు. ఇప్పుడు రాజధానిపై జగన్ చేస్తున్న కామెంట్ల వెనుక వ్యూహం ఏమిటనేది తేలాల్సి ఉంది.

# సజ్జలకు వరుస కష్టాలు..

**హైదరాబాద్ పెన్ పవర్:**

సజ్జల కుటుంబానికి వరుసగా షాక్ లు తప్పడం లేదు. కడప జిల్లాలో సజ్జల ఎస్టేట్ నుంచి భారీగా భూములను ప్రభుత్వం స్వాధీనం చేసుకున్న సంగతి తెలిసిందే. వైయస్సార్ కాంగ్రెస్ హయాంలో సజ్జల కుటుంబం భారీగా ప్రభుత్వ భూమిని ఆక్రమించుకుందన్న ఆరోపణలు ఉన్నాయి. దీంతో దర్యాప్తు చేసిన కూటమి ప్రభుత్వం దాదాపు 60 ఎకరాలకు పైగా ఆక్రమణలు ఉన్నట్టు తేల్చి ఆ భూములను నిన్ననే వెనక్కి తీసుకుంది. అయితే బాగా సజ్జల కుమారుడు భార్గవ రెడ్డికి సుప్రీంకోర్టులో నిరాశ తప్పలేదు. ఓ కేసులో బెయిల్ నిరాకరించడంతో పాటు ధర్మాసనం సంచలన వ్యాఖ్యలు చేసింది. అంత తేలిగ్గా తప్పించుకోలేరని హెచ్చరించింది. దీంతో సజ్జల భార్గవ రెడ్డికి ఉచ్చు ఖాయమని స్పష్టమైంది. వైయస్సార్ కాంగ్రెస్ హయాంలో వైసిపి సోషల్ మీడియా విభాగాన్ని హ్యాండిల్ చేసేవారు సజ్జల భార్గవ్ రెడ్డి. పార్టీతో పాటు ప్రభుత్వంలో సజ్జల రామకృష్ణారెడ్డి క్రియాశీలకంగా వ్యవహరించారు. ఆ సమయంలోనే పార్టీలో అత్యున్నతంగా భావించే సోషల్ మీడియా విభాగ బాధ్యతలను భార్గవ్ రెడ్డికి అప్పగించారు. అయితే అప్పట్లో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రాజకీయ ప్రత్యర్థులపై విష ప్రచారం చేయడానికి ఈ సోషల్ మీడియాను ఉపయోగించింది. చివరకు న్యాయవ్యవస్థ పై సైతం కామెంట్స్ చేసిన సందర్భాలు ఉన్నాయి. ఇప్పుడు దాని పైనే కూటమి ప్రభుత్వం ఫోకస్ పెట్టింది. ముఖ్యంగా సజ్జల భార్గవ్ రెడ్డి పై వరుసగా కేసులు నమోదయ్యాయి. ఆయన అరెస్టు తప్పదని ప్రచారం జరుగుతోంది. వాస్తవానికి ఇప్పటికే సజ్జల భార్గవ్ రెడ్డిని అరెస్టు చేయాల్సి ఉంది. అయితే కిందిస్థాయి కోర్టులు ఆయనకు ముందస్తు బెయిల్ ఇవ్వలేదు. దీంతో సుప్రీంకోర్టు తలుపు తట్టారు. పిటిషన్ దాఖలు చేశారు. అయితే ముందస్తు బెయిల్ ఇచ్చేందుకు అత్యున్నత న్యాయస్థానం నిరాకరించింది. అరెస్టు నుంచి రెండు వారాలపాటు మధ్యంతర ఉపశమనం కల్పించింది. ఎంతలో ట్రయల్ కోర్టును ఆశ్రయించాలని ఆదేశించింది. దీంతో కేసు మొదటికి వచ్చినట్టు అయింది. గతంలో కిందిస్థాయి కోర్టుల్లో సజ్జల భార్గవ్ రెడ్డికి బెయిల్ రాలేదు. అందుకే సుప్రీంకోర్టును ఆశ్రయించి ముందస్తు బెయిల్ పొందాలని భావించారు. కానీ ఇక్కడ కూడా సానుకూల తీర్పు రాలేదు. సుప్రీంకోర్టులో జస్టిస్ పంకజ్ మిత్తల్, ఎస్వీఎన్ భట్టి ధర్మాసనం విచారణ చేపట్టింది. ఈ సందర్భంగా న్యాయమూర్తులు సజ్జల భార్గవ్ రెడ్డి వ్యవహరించిన తీరుపై ఆగ్రహం వ్యక్తం చేశారు. సోషల్ మీడియాలో ఆయన పెట్టిన పోస్టులపై అభ్యంతరం వ్యక్తం చేశారు.' సోషల్ మీడియాలో మీరు పెట్టిన పోస్టులు మాకు అర్థం కాలేదనుకున్నారా? ఏ ఆలోచనతో పోస్టులు పెట్టారో ఆ మాత్రం తెలుసుకోలేమా? ఆ పోస్టులు భరించరాని స్థాయికి వెళ్ళాయి. తప్పు ఎవరు చేసినా తప్పే. ఇలాంటి వాటిని వ్యవస్థ క్షమించదు. తప్పక శిక్షిస్తుంది. సోషల్ మీడియా దుర్వినియోగం కేసుల్లో త్వరగా బెయిల్ వస్తుందనుకోవద్దు. అలా బెయిల్ వస్తే ప్రతి ఒక్కరు ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తారు ' అని న్యాయమూర్తులు ఆగ్రహం వ్యక్తం చేశారు. అయితే ఈ పరిణామం సజ్జల భార్గవరెడ్డికి షాక్ ఇచ్చింది. ముస్ముందు ఈ కేసుల్లో కీలక తీర్పులు వచ్చే అవకాశం కనిపిస్తుండడంతో.. జగన్ సోషల్ మీడియా శిబిరం ఆందోళనతో ఉన్నట్లు తెలుస్తోంది



# కళ్ళల్లో కారం చల్లి కారు డ్రైవర్ పై దాడి



**హైదరాబాద్ పెన్ పవర్:** గుర్రంకొండ మండలంలో అర్ధరాత్రి గుర్తు తెలియని వ్యక్తులు సర్పంచి భర్త కారు డ్రైవర్ కళ్ళల్లో కారం చల్లి దాడికి పాల్పడటం శనివారం ఉదయం వెలుగు చూసింది. తీవ్ర కలకలం రేపుతోన్న ఘటనపై వివరాలు.. మండలంలోని ఎల్లుట్లకి చెందిన సర్పంచి లలిత భర్త మురళి కారును గుర్రంకొండకు తీసుకు రమ్మని డ్రైవర్ కు ఫోన్ చేశాడు. పెద్దమండెం రోడ్డు, మావిళ్ళవారిపల్లె సమీపాన ఉన్న ఘాట్ వద్దకు కారు రాగానే గుర్తు తెలియని వ్యక్తులు అడ్డగించి డ్రైవర్ కళ్లల్లో కారం చల్లారు. ఆ సమయంలో కారులో మురళి లేక పోవడంతో డ్రైవర్ పై దాడి చేసినట్లు తెలుస్తోంది. మురళి కారులో ఉండి ఉంటే జరగరానిది ఏదైనా జరిగేదని స్థానికులు అనుమానం వ్యక్తం చేస్తున్నారు. ఈ ఘటనకు ఆర్థిక లావా దేవీలా..? లేక పాత కక్షలా..? అన్నది పోలీసుల దర్యాప్తులో తెలియాల్సి ఉంది.

# అయోధ్యలో వేగంగా రామమందిర పనులు
# సప్త మందిర విభాగం నిర్మాణం పూర్తి

**హైదరాబాద్ పెన్ పవర్:**
అయోధ్యలోని రామ జన్మభూమి ఆలయ నిర్మాణ పనులు ఇప్పుడు చివరి దశకు చేరుకున్నాయి. ఈ ఆలయ నిర్మాణం పనులకు సంబంధించిన ముఖ్యమైన సమాచారాన్ని ఆలయ నిర్మాణ కమిటీ చైర్మన్ నృపేంద్ర మిశ్రా ఈరోజు పంచుకున్నారు. రామ దర్బారలో ప్రతిష్టించాల్సిన దైవిక విగ్రహాలు ఈ రోజు ఎప్పుడైనా ఆలయ ప్రాంగణానికి చేరుకోవచ్చని చెప్పారు. ఈ విగ్రహాలను మొదటి అంతస్తులో ప్రతిష్టిస్తారు. రామ దర్భార్ లో శ్రీరాముడు, సీత దేవి, లక్ష్మణుడు, హనుమంతుడి విగ్రహాలు కొలువు దీరనున్నారు.ప్రాణ ప్రతిష్ఠకి సంబంధించిన మతపరమైన ఆచారాలు జూన్ 3 నుంచి ప్రారంభమై జూన్ 5న ముగుస్తాయి. ఈ ప్రత్యేక సందర్భానికి ముందు.. ప్రధాన ఆలయ నిర్మాణ పనులన్నీ పూర్తవుతాయి. ప్రాకారము, శేషావతార ఆలయం వంటి మిగిలిన నిర్మాణం పనులు సెప్టెంబర్ , అక్టోబర్ మధ్య పూర్తయ్యే అవకాశం ఉందని చెప్పారు.సప్త మందిర విభాగం నిర్మాణం ఇప్పటికే పూర్తయింది. అక్కడ ఋషులు, సాధువుల విగ్రహాలను ప్రతిష్టించారు. అంతేకాదు ఈ ఆలయం మధ్యలో ఉన్న పుష్కరణి నిర్మాణం కూడా పూర్తయింది. నిర్మాణ కమిటీ చైర్మన్ నృపేంద్ర మిశ్రా ప్రకారం.. 2020 లో నిర్ణయించిన నిర్మాణ ప్రణాళికలోని అన్ని పనులు 2025 ఏడాది చిరకి పూర్తవుతాయి.ఆలయానికి సంబంధించిన గేట్ల గురించి మాట్లాడుకుంటే.. నాలుగు ప్రధాన గేట్లు నిర్మిస్తున్నారు. వీటిలో ఉత్తర ద్వారం మే నాటికి సిద్ధంగా ఉండాల్సి ఉంది.. అయితే నిర్మాణంలో తలెత్తిన కొన్ని సాంకేతిక అడ్డంకుల కారణంగా.. ఈగేటు ఇప్పుడు జూన్ 30 నాటికి పూర్తవుతుంది. దీని తరువాత గేట్ నంబర్ 11 నిర్మాణం ఆగస్టు చివరి నాటికి పూర్తవుతుంది. గేట్ నంబర్ 3 నిర్మాణం పని ప్రారంభమవుతుంది.దీనితో పాటు ఆడిటోరియం, అతిథి గృహం, ఇతర సౌకర్యాల నిర్మాణ పనులు కూడా వేగంగా జరుగుతున్నాయి. రామమందిర నిర్మాణం షెడ్యూల్ ప్రకారం జరుగుతోంది, త్వరలో ఈ దివ్య నివాసం పూర్తవుతుందని చెప్పారు నృపేంద్ర మిశ్రా.

# పి ఓ పి భూముల ఆన్లైన్ పై
# సమగ్ర దర్యాప్తు చేపట్టాలి

**హైదరాబాద్ పెన్ పవర్:** బ్రహ్మంగారి మఠం మండల పరిధిలోని రెవెన్యూ గ్రామాలలో పి ఓ టి భూముల ఆన్లైన్ పై ప్రభుత్వం సమగ్ర దర్యాప్తు చేపట్టి బాధ్యులైన అధికారులపై తక్షణమే చర్యలు చేపట్టాలని భారతీయ జనతా పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యులు చంద్రకాంతం ఈశ్వరయ్య అన్నారు శు క్రవారం వారు మండల కేంద్రంలో మాట్లాడుతూ బ్రహ్మంగారిమఠం మండలంలో వేలాది ఎకరాల ప్రభుత్వ భూములు ఉన్న ప్రభుత్వ కార్యాలయాల నిర్మాణాలకు కూడా ప్రభుత్వ స్థలం కూడా దొరకని స్థితిలో బ్రహ్మంగారి మఠం మండలం ఉందన్నారు. 2005 మరియు 2018 వ సంవత్సరంలో మండల రెవెన్యూ అధికారులు ఆర్ ఎస్ ఆర్ రెవెన్యూ రికార్డుల ప్రకారం కొన్ని సర్వే నంబర్లను పి ఓ పి లోకి మార్పు మార్పు చేసిన విషయం అందరికీ తెలుసన్నారు. ఆర్ఎస్ఆర్ అసలైన సర్వేనెంబర్ సంబంధించిన విస్తీర్ణం అలాగే ఉంచి అసలైన సర్వేనెంబర్ కు బార్ వన్,బార్ 2 ఇలా మార్పు చేసి ఆన్లైన్ చేయడం జరిగిందన్నారు ఏదైనా ఒక సర్వే నెంబర్ జిల్లా కలెక్టర్ గారి లాగిన్ లో ఉన్నప్పుడు వారి అనుమతి లేకుండానే ఏ విధముగా ఆన్లైన్ చేశారో వాటిపై సమగ్ర దర్యాప్తు కొనసాగించాలన్నారు. ముఖ్యముగా సోమిరెడ్డిపల్లి దిరసవంచ నాగిశెట్టిపల్లి రెవెన్యూ గ్రామాల పరిధిలో ఉన్న ప్రొబిటేట్ ప్రాపర్టీ కింద నమోదు చేసిన సర్వే నంబర్లు ఏ విధముగా ఆన్లైన్ చేశారో సమగ్ర దర్యాప్తు చేయాలని భారతీయ జనతా పార్టీ బి మఠం తరపున డిమాండ్ చేస్తున్నామన్నారు. బ్రహ్మంగారిమఠం పుణ్యక్షేత్రముగా పర్యాటకంగా అభివృద్ధి చెందుతున్న ప్రదేశములో అభివృద్ధి పనులు చేయుటకు జానెడు ప్రభుత్వ స్థలాలు లేవంటే సిగ్గు పడాల్సిన దౌర్భాగ్యపు స్థితి నెలకొన్నదన్నారు

## బెంజ్ సర్కిల్ సమీపంలో అగ్ని ప్రమాదం... ముగ్గురి మృతి

**హైదరాబాద్ పెన్ పవర్:** నగరంలోని బెంజ్ సర్కిల్ సమీపంలో శనివారం ఉదయం అగ్ని ప్రమాదం చోటుచేసుకుంది. ఓ భవనంలో విద్యుదాఘాతంతో మంటలు చెలరేగాయి. ఈ ప్రమాదంలో ముగ్గురు మృతి చెందినట్లు సమాచారం. మృతుల్లో ఒకరి పేరు ముత్యాలమ్మగా గుర్తించారు. మరో ఇద్దరి వివరాలు సేకరిస్తున్నారు. అగ్ని మాపక సిబ్బంది ఘటనాస్థలికి చేరుకుని మంటలను ఆర్పి వేశారు.

## వింజమూరు లో రెండు ఇళ్లలో దొంగతనాలు

**హైదరాబాద్ పెన్ పవర్:** ఉదయగిరి వింజమూరులోని గాయిత్రి నగర్ లోని చంద్రశేఖర్ రెడ్డి ఇంటిలో మరియు సోమిశెట్టి వెంకటేశ్వర్లు ప్రభుత్వ ఉపాధ్యాయుని ఇంటిలో ఒకే రోజు వరుస దొంగతనాలు జరిగాయి.కలిగిరి సిఐ వెంకట రమణ సంఘటన స్థలానికి చేరుకుని దొంగతనం జరిగిన ప్రదేశాన్ని పరిశీలించారు. వెంకటేశ్వర్లు ఇంటిలో దేవుని గదిలో ఉన్న 30 సవర్ల బంగారం 13 వేల రూపాయల నగదు దొంగతనానికి గురి అయినట్లు ఆయన తెలియజేసేరు. అలాగే మద్దూరి చంద్రశేఖర్ రెడ్డి ఇంటిలో దేవుని దగ్గర ఉన్న దీపారాధన కు సంబంధించిన వెండి వస్తువులను దొంగిలించారు. సుమారు పదివేల రూపాయలు విలువ ఉంటుందని ఆయన తెలిపారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ నిన్న సాయంత్రం జొన్నవాడ క్షేత్రానికి వెళ్లి తిరిగి ఉదయం ఇంటికి వచ్చిన సమయంలో ఇంటి తలుపులు పగలగొట్టినట్టు గుర్తించి స్థానిక పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశామన్నారు. సిఐ పరిశీలించి క్లూస్ టీం ద్వారా వివరాలు సేకరించి తొందరలోనే దొంగల్ని పట్టుకుంటామన్నారు

## షాద్ నగర్ రైల్వే ఆర్ఓబి వంతెనకు 184 కోట్లు మంజూరు.

**హైదరాబాద్ పెన్ పవర్:** ఆర్ఓబి నిర్మాణానికి ప్రభుత్వం 184 కోట్ల రూపాయలను కేటాయించిందని ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ తెలిపారు.. ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి మరియు ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ చిత్ర పఠాలకు పాలాభిషేకం చేసిన కాలనీవాసులు.
వాయిస్ ఓవర్.. రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ పట్టణంలోని చటాన్ పల్లి రైల్వే గేటు వంతెన నిర్మాణానికి నిధులు కేటాయించిన ప్రభుత్వానికి కృషి చేసిన ఎమ్మెల్యేకు కాలనీవాసులు కృతజ్ఞతలు తెలిపారు. ఎమ్మెల్యే కు సన్మానం చేసి సీఎం రేవంత్ రెడ్డి చిత్ర పటానికి, ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ చిత్ర పటానికి పాలాభిషేకం చేశారు. ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ మాట్లాడుతూ ఎన్నో ఏళ్లుగా రైల్వే గేటు ద్వారా ఇబ్బందులు పడుతున్న సుమారు 25 గ్రామాల ప్రజలకు ఈ ఫ్లై ఓవర్ నిర్మాణం వల్ల సౌలభ్యం చేకూరుతుందన్నారు. వంతెన నిర్మాణాన్ని ఆరు నెలల్లో పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తెస్తామన్నారు. నిర్మాణంలో భాగంగా ఆస్తులు కోల్పోతున్న ప్రజలకు 35 కోట్ల రూపాయలను నష్టపరిహారంగా కేటాయించామన్నారు.

## నిర్మాణాత్మక ప్రతిపక్ష పాత్ర ను కేటీఆర్ మర్చిపోయారు: మంత్రి సీతక్క

**హైదరాబాద్ పెన్ పవర్:** పంచాయతీ గ్రామీణ అభివృద్ధి, మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క సచివాలయంలో మీడియా తో మాట్లాడారు. సిస్టర్ స్ట్రోక్ తో కేటీఆర్ కు చిన్న మెదడు చితికిపోయింది. కాళేశ్వరం లో కమీషన్ తీసుకున్నప్పుడు లేని భయం.. కమీషన్ ముందు కు రావడానికి ఎందుకని అడిగారు. గ్లోబెల్స్ ప్రచారం లో నిన్ను మించిన వారు లేరు... కేటీఆర్.. నీకు గ్లోబెల్ అవార్డు ఇవ్వాలి. అబద్దాల పునాదుల పై బిఆర్ఎస్ నడుస్తుంది. గోబెల్స్ ను కేటీఆర్ మించిపోయాడు. కవిత అన్న దెయ్యం కేటీఆరే కావొచ్చు.. రాహుల్ గాంధీ గురించి మాట్లాడే స్థాయి కేటీఆర్ కు లేదు. కాళేశ్వరం కూలిపోయినప్పుడు అధికారం లో ఉంది బిఆర్ఎస్ కాదా.. మోడీ ప్రశంసల కోసమే... ఈడీ గురించి కేటీఆర్ మాట్లాడుతున్నాడు. రేవంత్ రెడ్డి పీసీసీ అధ్యక్షుడు గా ఉన్నప్పుడు ఈ కేసు బుక్ చేసారు.

# సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలి

**సికింద్రాబాద్: పెన్ పవర్:** సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని ప్రజలకు మాజీ మంత్రి, సనత్ నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ సూచించారు. వెస్ట్ మారేడ్ పల్లిలోని తన క్యాంపు కార్యాలయంలో 44మంది కళ్యాణ లక్ష్మి, షాది ముబారకు లబ్ధిదారులకు కార్పొరేటర్లు, అధికారులు, నాయకులతో కలసి చెక్కుల పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇప్పటికే లబ్ధిపొందిన వారు తమ పరిసరాలలోని అర్హులైన వారు లబ్ధిపొందే విధంగా అవగాహన కల్పించాలని కోరారు. పేద, మధ్య తరగతి ప్రజలకు మేలు జరిగేలా అన్ని విధాలుగా అండగా ఉంటానని హామీనిచ్చారు.

# డ్రైనేజీ సీసిరోడ్ లేకప్రజలు ఇక్కట్లు

**డుబ్రిగుడ: పెన్ పవర్:** మండలం ఫోతంగి పంచాయతీ బల్లుగుడ గ్రామం లో రెండవ వీదీలో డ్రైనేజి సీసిరోడ్ లేక గ్రామ గిరిజనులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు అలాగే వర్షకాలంలో వర్షం వచ్చిన్నప్పుడు నివాస గృహానికి వరదలు చేరడం వలన ఇంబ్బందికి గురై రెండో వీధిలో సీసిరోడ్ లేక మనుషులు రావలన్న ఊరు చుట్టు తిరిగి రావలసిన పరిస్థితి వస్తుంది ఈవిషయంపై ఎన్నొసార్లు అదికారులకు ధరఖస్తు పెట్టాం కాని ఏఒక్కరు స్పందించాలేదు కావున ఇప్పటికైనా సీసిరోడ్ డ్రైనేజ్ మంజూరు చెయ్యాలని ప్రజలు కోరారు

## కడప జిల్లాలో ఘోర రోడ్డు ప్రమాదం.

### లారీ, కారు ఢీకొని అక్కడికక్కడే నలుగురు మృతి



**హైదరాబాద్ పెన్ పవర్::**కడప జిల్లాలో ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. లారీ-కారు ఢీకొని అక్కడికక్కడే నలుగురు మృతి చెందారు. రాయచోటి నుంచి కడప నగరానికి కారులో వస్తుండగా సి.కె దిన్నె మండలం గువ్వలచెరువు వద్ద ఈ ప్రమాదం జరిగింది. ఘాట్ మలుపు వద్ద కారుపైకి లారీ దూసుకెళ్లింది. వెనుక వైపు నుంచి వచ్చిన లారీ అతివేగంగా కారును ఢీకొట్టింది. దీంతో ఆ వేగానికి లారీ కారుపై పడడంతో ముందుభాగం మినహా మిగతా అంతా లారీ కింద పడి నుజ్జునుజ్జు అయ్యింది. కారులో ప్రయాణిస్తున్న ఏడుగురిలో నలుగురు అక్కడికక్కడే చనిపోయారు. వీరంతా బద్వేల్ ప్రాంతానికి చెందిన వారిగా పోలీసులు గుర్తించారు. కారు నుజ్జునుజ్జు కావడంతో ఇరుక్కుపోయిన మృతదేహాలను పోలీసులు అతి కష్టం మీద బయటకు తీయాల్సిన పరిస్థితి ఏర్పడింది. ఈ ప్రమాదంతో రెండు కిలోమీటర్ల మేర వాహన రాకపోకలు నిలిచిపోయాయి. ప్రమాదానికి అతివేగమే కారణంగా తెలుస్తోంది.

# కవితపై వేటు... బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ సంతోష్ రావు... కేసీఆర్ పరిస్థితి జయలలిత మాదిరి తయారయింది: సామ రామ్మోహన్ రెడ్డి



**హైదరాబాద్ పెన్ పవర్:**బీఆర్ఎస్ పార్టీ అంతర్గత వ్యవహారాలపై తెలంగాణ కాంగ్రెస్ పార్టీ నేత సామ రామ్మోహన్ రెడ్డి సంచలన ఆరోపణలు చేశారు. ఎమ్మెల్సీ కవిత రాసినట్లుగా ప్రచారంలో ఉన్న లేఖ, పార్టీలో నెలకొన్న విభేదాలు, రాబోయే పరిణామాలపై ఆయన కీలక వ్యాఖ్యలు చేశారు. కవితను పార్టీ నుంచి సస్పెండ్ చేసేందుకు రంగం సిద్ధమైందని, త్వరలోనే ఈ ప్రకటన వెలువడుతుందని జోస్యం చెప్పారు.

గాంధీ భవన్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో సామ రామ్మోహన్ రెడ్డి మాట్లాడుతూ... కవిత లేఖ గురించి తాను పది రోజుల ముందే ప్రస్తావించానని గుర్తుచేశారు. ఆ లేఖలో పేర్కొన్న "దెయ్యాలు" మరెవరో కాదని, వారే సంతోష్ రావు, కేటీఆర్, హరీశ్ రావు అని ఆయన కుండబద్దలు కొట్టారు. కవితపై క్రమశిక్షణ చర్యగా సస్పెన్షన్ వేటు వేసేందుకు పార్టీలో ప్రయత్నాలు జరుగుతున్నాయని, ఈ విషయం ఒకటి రెండు రోజుల్లోనే అధికారికంగా ప్రకటిస్తారని ఆయన వ్యాఖ్యానించారు. బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ గా సంతోష్ రావును నియమించే అవకాశాలున్నాయని కూడా ఆయన అంచనా వేశారు.ప్రస్తుతం కేసీఆర్ పరిస్థితి తమిళనాడు మాజీ ముఖ్యమంత్రి జయలలిత చివరి రోజుల్లా తయారైందని రామ్మోహన్ రెడ్డి ఎద్దేవా చేశారు. ఒకవేళ కవితపై పార్టీ క్రమశిక్షణ చర్యలు తీసుకుంటే, ఆమె సొంతంగా రాజకీయ పార్టీని స్థాపించడం ఖాయమని, ఇందులో ఎలాంటి సందేహం లేదని ఆయన అభిప్రాయపడ్డారు. కవితతో మాట్లాడి సమస్యను పరిష్కరించుకోవాలనే ఆలోచన కేటీఆర్‌కు కూడా లేదని ఆయన తెలిపారు. కేసీఆర్‌ను సొంత మనుషులే వెన్నుపోటు పొడుస్తున్నారని... కుటుంబాన్ని విచ్ఛిన్నం చేస్తున్నా కేసీఆర్ నిస్సహాయుడిగా మిగిలిపోయారని విమర్శించారు. గతంలో పార్టీ అంతర్గత విషయాలను బయట మాట్లాడిన అనేక మందిపై కేసీఆర్ కఠిన చర్యలు తీసుకున్నారని, కానీ ఇప్పుడు అలాంటి చర్యలు తీసుకునే స్థితిలో ఆయన లేరని రామ్మోహన్ రెడ్డి పేర్కొన్నారు. కేసీఆర్‌తో కవిత భేటీ కాకుండా సంతోష్ రావు తరచూ అడ్డుకుంటున్నారని ఆరోపించారు. కేసీఆర్ ఏం చేయాలి, ఎవరిని కలవాలి అనే విషయాలను కూడా సంతోష్ రావే నిర్దేశిస్తున్నారని అన్నారు. చివరగా, కేసీఆర్‌ను కలవడానికి ఎమ్మెల్యేల దగ్గర సంతోష్ రావు డబ్బులు వసూలు చేస్తున్నారని సామ రామ్మోహన్ రెడ్డి తీవ్ర ఆరోపణలు చేశారు. ఈ వ్యాఖ్యలు ప్రస్తుతం తెలంగాణ రాజకీయాల్లో తీవ్ర చర్చనీయాంశంగా మారాయి.

# థియేటర్లో బందుపై క్లారిటీ ఇచ్చిన తెలుగు ఫిలిం ఛాంబర్

**హైదరాబాద్ పెన్ పవర్:**ఇటీవల కాలంలో ఇరు తెలుగు రాష్ట్రాలలోనూ థియేటర్లు బందు కాలు ఉన్నాయని వార్తలు వినిపిస్తూనే ఉన్నాయి. డిస్ట్రిబ్యూటర్లు, ఎగ్జిబిటర్లు, నిర్మాతల మధ్య ఈ చర్చలు గత కొన్ని రోజులుగా జరుగుతూనే ఉన్నాయి. ఈ క్రమంలో వివిధ రకాల వార్తలు బయటకు వస్తుండగా దీనిపై ఫిలిం ఛాంబర్ ఓ స్పష్టత ఇచ్చింది.

ఈ సందర్భంగా తెలుగు ఫిలిం చాంబర్ కార్యదర్శి కేవల్ దామోదర్ ప్రసాద్ గారు మాట్లాడుతూ... "ఇటీవల వినిపిస్తున్న కొన్ని వార్తలను బేస్ చేసుకుని ఈ మీటింగ్ పెట్టడం జరిగింది. దీనికై ఉదయం 11 గంటల నుండి ఫిలిం ఛాంబర్ లో ఒక మీటింగ్ నిర్వహించాము. ఈ మీటింగ్ కు రెండు తెలుగు రాష్ట్రాల ప్రముఖ నిర్మాతలు, ఎగ్జిబిటర్లు, డిస్ట్రిబ్యూటర్లు హాజరయ్యారు. ప్రస్తుతం థియేటర్ల పరిస్థితిపై ఉన్న కొన్ని సమస్యల గురించి చర్చలు జరగాయి. మే 1వ తారీకు నుండి థియేటర్లు మూతపడతాయని వార్త బయటకు వెళ్ళింది. కానీ అలా థియేటర్లు మూసి వేయడం అనేది జరగడం లేదు. అది పూర్తిగా ఊహాగానం మాత్రమే. ఈనెల 30వ తేదీన ఈసీ మీటింగ్ ఉండబోతుంది. ఆరోజు మూడు సెక్టార్లకు నుండి ఒక కమిటీ నిర్మించబోతున్నాము. ఓ నిర్ణీత సమయంలోనే ఈ సమస్యకు పరిష్కారం వచ్చేలా ఆ కమిటీ పని చేయబోతుంది. దీనికి సంబంధించిన ఎటువంటి వార్తలేనా ఫిలిం ఛాంబర్ ఇంకా అనుసంధాన సంస్థల నుండి బయటకు వస్తే కేవలం ఆ వార్తలను మాత్రమే ప్రచారం చేయండి. అంతేకానీ బయటనుండి వేరే ఇతర వార్తలు ఏమైనా వస్తే వాటిని దయచేసి నమ్మకండి, ప్రచారం చేయకండి. ఎందుకంటే అటువంటి అబద్ధపు వార్తలు కేవలం చిత్ర పరిశ్రమలో అనవసరమైన ఆటంకాలు తీసుకొస్తున్నాయి. అలాగే ఈ విషయంపై అవసరమైతే ప్రభుత్వంతో కూడా మాట్లాడతాము. గతంలో కూడా కొన్ని సమస్యలకు ప్రభుత్వంతో కూర్చుని చర్చించడం జరిగింది. అదేవిధంగా ఇప్పుడు కూడా చర్చించబోతున్నాము. చిత్ర పరిశ్రమలో ఎటువంటి కష్టాలు వచ్చిన బయట వారు ఎవరు వచ్చి ఆ కష్టాల నుండి బయటకి తీసుకున్నారు. కేవలం ఇండస్ట్రీ మాత్రమే ఆ కష్టాలను స్వయంగా బయట పడుతుంది. అలాగే ఏదో ఒక సినిమాను టార్గెట్ చేసి థియేటర్లు బంద్ చేస్తున్నారు అనే వార్తను పూర్తిగా ఖండిస్తున్నాము. ఇండస్ట్రీకి మంచి జరిగే విధంగానే ఎంత త్వరగా వీలైతే అంత త్వరగా ఈ సమస్యల నుండి బయట పడి ముందుకు వెళ్తాము" అన్నారు.

ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారు ప్రసన్నకుమార్, శ్రీధర్, సుధాకర్ రెడ్డి, శివ ప్రసాద్ రావు, కేల్ దామోదర్ ప్రసాద్, భరత్ భూషణ్, వెంకటేశ్వరరావు, సునీల్ నారంగ్, అనుపమ్ రెడ్డి, భరత్ చౌదరి, టి ఎస్ రాంప్రసాద్, సి కళ్యాణ్, ముత్యాల రామదాస్, ఎం సుధాకర్ తదితరులు.

# వికసిత్ భారత్ సాకారంతో స్వర్ణాంధ్రను సాధించేలా అడుగులు

**హైదరాబాద్ పెన్ పవర్:**స్వర్ణాంధ్ర విజన్ 2047 ద్వారా 2029 నాటికి రాష్ట్రంలో పేదరికం లేకుండా చేయడమే లక్ష్యంగా ఉన్నామని సీఎం చంద్రబాబు నాయుడు అన్నారు. పీ 4 ద్వారా ఈ లక్ష్యాన్ని చేరుకునేందుకు బలంగా సంకల్పించామని అన్నారు. వికసిత్ భారత్ 2047 సాకారంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ముందుందని పేర్కొన్నారు. ఢిల్లీలో ప్రధానమంత్రి నరేంద్రమోదీ అధ్యక్షతన జరిగిన నీతి ఆయోగ్ సమావేశంలో సీఎం చంద్రబాబు పాల్గొన్నారు. ఈ సమావేశంలో వృద్ధిరేటు, ఉపాధి, నైపుణ్యాభివృద్ధి, రెండవ, మూడవ శ్రేణి నగరాల అభివృద్ధి వంటి వివిధ అంశాలపై చర్చించారు.

**3వ స్థానానికి భారత ఆర్థిక వ్యవస్థ**

భారతదేశం ఆర్థిక వ్యవస్థ గత పదేళ్లలో 10వ స్థానం నుంచి 4వ స్థానానికి చేరుకుందని, త్వరలోనే 3వ స్థానానికి వెళ్తుందని సీఎం చంద్రబాబు ఆశాభావం వ్యక్తం చేశారు. డిజిటల్ ఇండియా, జీఎస్టీ, స్టార్టప్ ఇండియా, పీఎం గతిశక్తి, జల జీవన్ మిషన్ వంటి జాతీయ సంస్కరణలు అభివృద్ధికి దోహదం చేశాయని వివరించారు. ఫ్యామిలీ బెనిఫిట్ మేనేజ్మెంట్ సిస్టమ్ ద్వారా ప్రతి కుటుంబానికి అందుతున్న లబ్దిని ఏపీ ప్రభుత్వం డిజిటల్‌గా ట్రాక్ చేస్తోందన్నార. వన్ ఫ్యామిలీ%-% వన్ ఎంట్రప్రెన్యూర్ కార్యక్రమం ద్వారా నైపుణ్యాభివృద్ధి, స్వయం ఉపాధి అవకాశాల పెంపునకు కృషి చేస్తున్నామని తెలిపారు. ప్రతి కుటుంబం నుంచి పారిశ్రామికవేత్త వచ్చేలా పాలసీలు తీసుకొచ్చామని, 175 నియోజకవర్గాల్లో 175 %మీవీజు% పార్కులు, వన్ డిస్ట్రిక్ట్ వన్ పార్క్‌ను ప్రవేశపెడుతున్నామని సీఎం వివరించారు.

**టెక్నాలజీ అభివృద్ధికి ఏపీ మార్గం**




రాష్ట్రంలో టెక్నాలజీ అభివృద్ధి చేపడుతున్న కార్యక్రమాలను కూడా సీఎం చంద్రబాబు సమావేశంలో లేవనెత్తారు. కర్నూలు జిల్లా ఓర్వకల్లులో డ్రోన్ సిటీ, అమరావతి రాజధానిలో క్వాంటమ్ వ్యాలీ, విశాఖపట్నంలో బయోమెడికల్ మాన్యుఫ్యాక్చరింగ్ హబ్ ద్వారా టెక్నాలజీ ఆధారిత అభివృద్ధికి ఏపీ మార్గం వేస్తోందన్నారు. అంతర్జాతీయ స్థాయి ప్రమాణాలకు అనుగుణంగా విశాఖపట్నంను అభివృద్ధి చేస్తున్నామని, విశాఖ మోడల్‌ను అమరావతి, తిరుపతి, కర్నూలుకు విస్తరించేలా కేంద్రం సహకరించాలని కోరారు. డిజిటల్ గవర్నన్సులో గూగుల్ ఏఐ టెక్నాలజీ వినియోగిస్తున్నామన్నారు. ప్రతి కుటుంబానికి ఫ్యామిలీ బెనిఫిట్ డిజిటల్ పాస్ బుక్ క్రియేట్ చేస్తున్నామని వివరించారు. టాటా ఇన్నొవేషన్ హబ్, ఎఐ ఆధారిత పాలన ద్వారా రాష్ట్రం స్టార్టప్‌లకు, ఉద్యోగ సృష్టికి మార్గదర్శకంగా మారిందని అభిప్రాయ పడ్డారు. సర్క్యులర్ ఎకానమీ, అభివృద్ధి వికేంద్రీకరణ, మిషన్ కర్మయోగి వంటి కార్యక్రమాల ద్వారా సమగ్రాభివృద్ధిని ఆంధ్రప్రదేశ్ సాధిస్తోందని అన్నారు.

**జీడీపీ, పాపులేషన్ మేనేజ్మెంట్, టెక్నాలజీ చర్చ**

రాష్ట్రాభివృద్ధికి ఉపకరించే మూడు కీలక అంశాలను గురించి సీఎం చంద్రబాబు సమావేశంలో ప్రస్తావించారు. పెట్టుబడులు, తయారీ, ఎగుమతులు, ఉద్యోగ సృష్టి వంటి అంశాలపై దృష్టి పెట్టి, పీపీపీ ప్రాజెక్టులకు కేంద్రం వయబిలిటీ గ్యాఫ్ ఫండింగ్ కు మద్దతుగా ఉండటం ద్వారా జీడీపీ వృద్ధికి దోహదపడుతుందని అన్నారు. అదేవిధంగా ప్రస్తుతం ప్రపంచంలోని అనేక దేశాలు జనాభా లేమి సమస్యతో ఇబ్బందులు పడుతున్నాయని, తద్వారా అభివృద్ధిపై ప్రభావం పడే అవకాశం ఉందన్నారు. కానీ భారతదేశానికి ఉన్న జనాభా కలిసొచ్చే అంశమని అన్నారు. పాపులేషన్ మేనేజ్మెంట్ ద్వారా దేశంలో వృద్ధుల శాతాన్ని తగ్గించుకునే అవకాశం ఉందన్నారు. ఈ ఉద్దేశంతోనే స్థానిక ఎన్నికల్లో ఇద్దరు పిల్లల నిబంధన రద్దు, మాతృత్వ సెలవులు పెంపునకు ఏపీ ప్రభుత్వం చర్యలు తీసుకుందన్నారు. అదే విధంగా కృత్రిమ మేధ, క్వాంటమ్ కంప్యూటింగ్, డ్రోన్లు, డిజిటల్ ప్లాట్‌ఫామ్‌లు వినియోగంతో పాలనలో వేగం పెంచడమే కాకుండా, పౌర సేవలను విరివిగా అందించవచ్చని అన్నారు.

**డిజిటల్ మౌలిక సదుపాయాలకు ఏపీ ఆదర్శం**

స్వర్ణ ఆంధ్ర విజన్ 2047 ద్వారా ఆంధ్రప్రదేశ్ ఆవిష్కరణలు, డిజిటల్ మౌలిక సదుపాయాలు, స్థిరమైన అభివృద్ధి లక్ష్యాలతో జాతీయ అభివృద్ధికి దోహద పడేలా ఆదర్శంగా నిలుస్తుందని సమావేశంలో సీఎం చంద్రబాబు స్పష్టం చేశారు. భారతదేశానికి స్వాతంత్ర్యం సిద్ధించి 100 ఏళ్లు పూర్తి చేసుకునే నాటికి దేశ లక్ష్యాలకు అనుగుణంగా...మార్గదర్శకత్వం వహించేలా ఏపీ ముందుండి నడవడానికి సిద్ధంగా ఉందని పునరుద్ఘాటించారు.

# బిఆర్ఎస్ లో ఆ ముగ్గురి ముసలం

**హైదరాబాద్ పెన్ పవర్:** ట్రబుల్ షూటర్‌గా పేరున్న హరీష్‌ను షూట్ చేయాలని పార్టీలోనూ బయటా ఎవరు కోరుకుంటున్నారు.భారతీయ రాష్ట్ర సమితి బిఆర్ఎస్ లో ఆ ముగ్గురి మధ్య ఏం జరుగుతోంది, నాలుగో పాత్ర లో కీలక సూత్రధారి ఏం చేయబోతున్నారు? కెసిఆర్ నిర్ణయిస్తే తను కేటీఆర్ నాయకత్వంలో పని చేయడానికి సిద్ధంగా ఉన్నానని. హరీష్ రావు ప్రకటించడం ఆ తదుపరి కేటీఆర్ ఆయన ఇంటికి వెళ్లి మాట్లాడటం, ఎమ్మెల్సీ కవిత భిన్న స్వరాలు వినిపించడం దేనికి నిదర్శనం? వీటి అన్నిటిపై సర్వాధినేత కెసిఆర్ మౌన సంకేతాలు ఏమిటి? ఇవన్నీ వ్యక్తిగత సర్దుబాటులో సవాళ్లేనా, రాజకీయ వ్యూహాలు ప్రజా సంబంధమైన అంశాలు అసలంటూ ఉన్నాయా దేశాన్ని పాలించే బిజెపి, మరీ ముఖ్యంగా ప్రధాని నరేంద్ర మోదీ హోం మంత్రి అమిత్ షా ల అదృశ్య హస్తం ఎలా పనిచేస్తుంది? ఈ ముగ్గురు ఒకే కుదురు కింద కొనసాగడం సాధ్యమ ఏద్కైనా, ఇప్పుడు బిఆర్ఎస్ నేతలను అభిమానులను ఆందోళన గురి చేస్తున్న ప్రశ్నలు ఇవి. భారతపాకిస్తాన్ యుద్ధమేఘాలు. ఆంధ్రప్రదేశ్ తగాదాలలోనే తలమునకలవుతున్న మీడియాలో వీటికి తగినంత సమయం, స్థలం లభించక పోవచ్చు. కానీ తెలంగాణ పరిణామాలు పరిశీలించే వారికీ అందులో నూ బిఆర్ఎస్ చుట్టూ తమ కార్యక్రమాలు ముడి వేసుకున్న వారికి ఈ ప్రశ్నలు అనివార్యం అవుతున్నాయి. ఊహాగానాలు కట్టు కథలు. అని కొట్టి వేయడానికి వీలు లేకుండా సాక్షాత్తు సంబంధిత కీలక నేతల నుంచే నేరుగా వస్తున్న సంకేతాలు అవి. వాస్తవానికి ఈ వ్యాఖ్యత ఇటీవల రాసిన నాలుగు వ్యాసాల పరంపరలో ఈ ప్రశ్నలన్నీ లేవనెత్తబడినవ. కాకపోతే. అప్పుడు అనుకున్న దాని కంటే వేగంగా, జటిలంగా ఇవి తీసుకొచ్చాయి. బిఆర్ ఎస్ ఇబ్బందికర పరిస్థితి వల్ల ఏర్పడిన స్తబ్దత, శూన్యత దీనికి ఒక ప్రధాన కారణం.హరీష్ రావు విషయమే తీసుకుంటే ట్రబుల్ షూటర్ గా పేరున్న ఆయనను షూట్ చేయాలని పార్టీలోనూ, బయటా ఎవరు కోరుకుంటున్నారు? లేక ఆయనకు తుపాకీ ఇచ్చి ఎవరైనా షూట్ చేయించాలనుకుంటున్నారా, కాంగ్రెస్ బిజెపిల హస్తం ఇందులో ఉన్నదని కొంతమంది చేసే ఆరోపణల నిజమెంత? నేను కేసీఆర్ నిర్ణయిస్తే కేటీఆర్ నాయకత్వంలో పని చేస్తానని ఎన్నిసార్లు ప్రకటించాలని, హరీష్ రావు అడుగుతుంటారు. అయితే కెసిఆర్ నిర్ణయిస్తే అనే తోక ఎందుకు తగిలిస్తారు? మీరుగా స్వయంగా అనుకూలత ప్రకటించడం జరగదా అని ప్రత్యర్థి వర్గాలు సవాల్ విసురుతాయి. పార్టీకి కర్త కర్మ క్రియ కెసిఆర్ కనుక ఆయన చెప్పినట్టు చేస్తానని చెప్పడం సరైనదని ఆయన అంటారు. ప్రాంతీయ పార్టీలలో అధినేతల కుమారులే వారసులు కావటం సర్వ సాధారణం గనక దీనికి హరీష్ మానసికంగా ఎప్పుడో సిద్ధమై ఉన్నారని కూడా అనుచరులు చెబుతుంటారు. అయితే నిజంగా కేసీఆర్ అలాంటి ప్రకటన చేస్తే ఆ మరుక్షణం ఆశ్చర్యకరమైన పరిణామాలు తప్పవని కొందరు సన్నిహితుల్కైన మీడియా మిత్రులు ఇప్పుడు కూడా చెబుతున్నారు. ట్రబుల్ షూటర్ బిరుదుతో ట్రబుల్స్, వచ్చినప్పుడు మాత్రం వాడుకొని ఆయననే ట్రబుల్స్ లో పెడుతుంటే ఎలా అని అనుచరులు ఆవేదన వ్యక్తం చేస్తుంటారు. ఎందుకంటే టిఆర్ఎస్ రజతోత్సవ సభ సమయంలో హరీష్ రావుకు ఎలాంటి ప్రాధాన్యత ఇవ్వలేదు. అక్కడ ఇచ్చే పిలుపు రాజకీయ సందేశం ఎలా ఉండాలన్న దానిపై ఆయన వెంటబడి అభిప్రాయాలు చెప్పే ప్రయత్నం చేసినా పెడచెవిన పెట్టారు. టిఆర్ఎస్ శాసనమండలి సభ్యుడు స్వయంగా చానల్లో ఇచ్చిన ఇంటర్వ్యూ దీన్ని ద్రవపరుస్తున్నది. భారీ సభ అనగానే ముందుగా కనిపించే హరీష్ రావును పక్కనపెట్టి సభలో ఇవ్వాల్సిన సందేశంపై కూడా సంప్రదించకుండా ఎన్ని మాటలు చెప్పినా లాభమేమిటని వారి ఆగ్రహం. ఆయన ను పక్కన పెట్టడానికి సిద్ధిపేటలో కాకుండా సభా స్థలాన్ని అటూ ఇటూ చెప్పి వరంగల్ తీసుకుపోయారని వారంటారు. అయితే హరీష్‌రావునుంచి ఆశించిన ఆర్థిక సహాయం రాకపోవడం ఈ ఆగ్రహానిక, మార్పులకు కారణమనేది ఇందుకు భిన్నమైన మరో కథనం. తమకు కాంగ్రెస్ విలన్ అని చెప్పడం ద్వారా బిజెపికి అనుకూల సంకేతాలు ఇస్తే చాలు అన్నది కేసీఆర్ అభిప్రాయమైతే నేరుగా బిజెపి అనుకూల వైఖరి తీసుకోవాలని పార్టీలో మరో వైఖరి గా చెబుతున్నారు ఇందులో హరీష్‌రావు, కేటీఆర్ లు ఎటు ఉంటారనేది ఒకట్కైతే కెసిఆర్ మాత్రం తెలంగాణ రాజకీయ నేపథ్యాన్ని బట్టి పూర్తిగా బిజెపిని నెత్తిన పెట్టుకోవద్దని అనుకుంటున్నట్టు అంతర్గత కథనాలు చెబుతున్నాయి. ఆపరేషన్ కగార్ ను వ్యతిరేకించటం సరైనద్కైనా ఆ ఒక్క దాంతో ఆయన బిజెపి వ్యతిరేక వైఖరి తీసుకున్నట్టుగా చెప్పడం సరైనదేనా? గత వ్యాసంలో చెప్పినట్టు కొన్ని వర్గాలు ముఖ్యంగా బుద్ధి జీవులు చేస్తున్న పని అదేబ్ వైయస్ రాజశేఖర్ రెడ్డి ఉన్నప్పటి నుంచి హరీష్ రావును ఎవరితోనో ముడిపెట్టి మాట్లాడటం జరుగుతూనే వస్తుంది కాబట్టి ఇవన్నీ పెద్ద ఆశ్చర్యం కలిగించవు. ఇప్పుడు కేటీఆర్ విషయానికి వస్తే పార్టీలో రెండవ స్థానం ఆయన నిర్వహిస్తున్నప్పటికీ విధాన నిర్ణయంలో మాత్రం కెసిఆర్ కేసి చూడడమే తప్ప మరో విధాయకం లేని పరిస్థితి. తమిళనాడులో కరుణానిధి కుమారుడు స్టాలిన్‌ను ఎప్పుడూ పూర్తి నేతగా చేయలేదు. అదే ఉత్తర ప్రదేశ్ లో ములాయం సింగ్ యాదవ్ తను ఉండగానే అఖిలేష్ యాదవ్ కు పగ్గాలప్పగించారు.